# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 56 పేజీలు - 6 ఆదివారం 19 జనవరి 2025


## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

**- తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లా పూజారి కాంకేర్– మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బీజాపుర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.



## సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

- మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన వివరాలు 2లో

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి



- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా వివరాలు 2లో



## భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే...

- పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్‌లో రాహుల్

**తొలి అక్షరం/పాట్నా,జనవరి18:** దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన‘ సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ‘ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. వివరాలు 2లో



## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

- మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం
- దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులర్పించారు. వివరాలు 2లో

## కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

- డేటా పేరుతో కోతలు విధించడం సరికాదు
- కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి
- బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది వివరాలు 2లో

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ్÷లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన వివరాలు 2లో

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు
- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి




## మరోమైలు రాయిని దాటిన ఇస్రో



- వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జనవరి 18 :** ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరి లోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునః ప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది.మరింత మెరుగు పరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహిం చేందు కు ప్రణాళికలు జరుగుతున్నా యని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్ర హాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పర్ మెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టి ంచింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జనవరి 18 :** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వామిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన వివరాలు 2లో




## పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

## రెండు ప్రైవేటు బస్సులు ఢీ

- ఇద్దరు దుర్మరణం



## సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷–డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహ ణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎ త్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూ పురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు
- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

## తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

### - రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషనే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

## భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

' బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷–ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిబీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు పాల్గొన్నారు.

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

- గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి18:**పంచాయతీ కార్మికుల వేతనాలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు హరీష్ రావుకి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. 2023 మార్చి 13న కలెక్టరేట్ల ముందు వంటా వార్పు చేపట్టి నిరసన తెలిపిన వార్త కథనాలను మరిచారా? అని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే నెలల తరబడి జీతాలు రాక పంచాయతీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఇవ్వకుండా అవస్థలకు గురి చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల వంటి వేల మంది చిరు ఉద్యోగులను కనీసం మీ ప్రభుత్వం గుర్తించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను మేము సరిదిద్దుతున్నాం, మీ హయాంలో అన్యాయానికి గురైన వర్గాలను ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేస్తున్నామని గట్టిగా బదులిచ్చారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇకపై 92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు తరహాలోనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆమె హితవు పలికారు.




## కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు కూడా వ్యవసాయ కూలీలే కదా.. వారికి భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కోటి మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ కూలీలకు కూడా భరోసా అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ముందే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## రెండు ప్రైవేటు బస్సులు ఢీ

- ఇద్దరు దుర్మరణం




**తొలి అక్షరం/సూర్యాపేట, జనవరి 18:** శనివారం తెల్లవారుజామున హైదరాబాద్–విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రెండు బస్సులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించారు. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన బస్సు అదుపుతప్పి ముందున్న మరో బస్సును ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న క్లీనర్ ఎగిరి బయటపడ్డాడని, అతనిపై నుంచి బస్సు వెళ్లడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడని తెలిపారు. మరో వ్యక్తి గుండెపోటుతో మరణించాడని చెప్పారు. కాగా, అతివేగం, దట్టంగా అలముకున్న పొగమంచుతో ముందు వాహనాలు కనిపించకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సీనియర్ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 18:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేడు మాజీ ముఖ్య మంత్రి టిడిపి వ్యవస్థాపక లు అన్న నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఉదయం 08.30 గంటలకు మరిపెడ బంగ్లా లో తాడూరి రమేష్ అధ్యక్షతన నటసార్వభౌముడు అయినటువంటి సీనియర్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది అనంతరం వర్ధంతి సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్ల లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది బొల్లికొండ హనుమంతు. టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు గండి సత్యనారాయణ మామిడాల వెంకన్న పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు. టీఎన్ఎస్ఎఫ్. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు రవి పొన్నం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 18:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజు పల్లి గ్రామానికి చెందిన బల్లెం ధర్మయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించారు విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గారు వారి నివాసానికి చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటాం అని ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో గుడిపూడి గోపాలరావు గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ పానుగంటి నరేష్, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీంకు జన్మదిన శుభాకాంక్షలు

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి18:** ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న సీనియర్ నాయకులు ,పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న షాద్ నగర్ నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ షాద్ నగర్ నియోజవర్గ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.



# నూతన ఉపాధ్యాయులకు టీపిటీఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి18:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాఖ ఆధ్వర్యంలో నేడు 19వ తేదీన ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగే డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని టిపిటిఎఫ్ దంతాలపల్లి మండలంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ మాట్లాడుతూ....ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు విద్యారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు.వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర విద్యా సమస్యలు వారి బాధ్యతల




గురించి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు.ఈ కారణంగానే ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సదస్సులో ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర,సమకాలిన కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి ప్రసంగించనున్నారని తెలిపారు.వృత్తిని భద్రత పాఠశాలల పరిరక్షణ అనే అంశంపై టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు ఉపన్యాసం ఇవ్వనున్నారని తెలిపారు.కావున ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని టీపిటిఎఫ్ దంతాలపల్లి మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీనివాసరెడ్డి, ఎం.రుద్రమరాజు, రాంబాబు, మోతీరామ్, పావని, రామ్మూర్తి,మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన లేక పక్షపాత పాలన అంటున్న నిర్వాశిత రేషన్ లబ్ధిదారులు

- **సేవాలాల్ సేన మండలాధ్యక్షులు బాదావత్ సురేష్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి18:** ప్రజాపాలన లేక పక్షపాత పాలన అంటున్న నిర్వాశిత రేషన్ లబ్ధిదారులు అని సేవాలాల్ సేన మండలాధ్యక్షులు బాదావత్ సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం చిన్న గూడూరు మండలం మేగ్యాతండా గ్రామంలో నిర్వహించిన సర్వేలో భాగంగా బాదావత్ సురేష్ మాట్లాడుతూ...ప్రజా పాలనలో రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకున్న వారి పేరు కాకుండ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీసేవ లో ఆన్లైన్ చేసుకున్న వారి పేరే ఖరారు చేశారని పేర్కొన్నారు.వాళ్లనే గుర్తించడంతో రేషన్ కార్డు లేని వారందరూ సర్వేకు వచ్చినటువంటి అధికారులను కలిసరాన్నరు.రేషన్ కార్డు లేనివారి దరఖాస్తులు ప్రజాపాలనలో ప్రభుత్వ పథకాలకు స్వీకరించారని గుర్తు చేశారు.నేడు చేస్తున్న సర్వేలో మాత్రం దరఖాస్తు దారుల వివరాలు లభ్యం కావడం లేదని వాపోయారు. ప్రజలు అధికారులని అడిగితే పేరు లేదని మొహం చాటేస్తున్నారనీ మండిపడ్డారు.గట్టిగా అడిగిన వారికి గత ప్రభుత్వం లో రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వివరాలే పోర్టల్ లో ఉన్నాయని అధికారులు చెప్పడం విడురంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజీవి, బిఆర్ఎస్ నాయకులు బాదావత్ రాము తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

- **తొర్రూర్‌లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తాం**
- **ఎన్టీఆర్ అభిమానులు, అభిమానుడు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 18:** తొర్రూర్ లో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తాం అనిఎన్టీఆర్ అభిమానులు అభిమానుడు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను తొర్రూర్ పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శనివారం ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ



సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు అభిమానుడు,మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాట్లాడుతూ..పేద ప్రజల కోసం అహర్నిశలు పాటుపడి తెలుగుజాతిని గర్వించే విధంగా కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ సినీ పరిశ్రమకు రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని, పేదల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరారు,త్వరలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పేర్ల జంపన్న, ఎన్నమనేని శ్రీనివాసరావు,కర్నే నాగరాజు,ధరావత్ జై సింగ్,డి. కుమారస్వామి,భోగ భాస్కర్, శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, కొయ్యాడ సాంబశివ, పులేందర్, ప్రదీప్ రెడ్డి,తూర్పాటి రవి,అలిసేరి రవిబాబు,సముద్రాల సోమన్న,మంగళపల్లి ఆశయ్య, మురళి,భూతం భరత్,పేర్ల ఉప్పలయ్య,పత్తి శ్రీనివాస్, మాలిక్, మందాటి వెంకన్న,గీతగాని వెంకన్న, రాజా,సైదులు,బాలు నాయక్, మహేందర్,చింతరంజన్, నారాయణ పాల్గొన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్.. వాహన దారులకు డెత్ వార్నింగ్..!!

- **ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్..**

**తొలిఅక్షరం/నెల్లికుదురు, జనవరి 18:** వాహన దారు లు( స్పీడు) ర్యాష్ రైడింగ్ తో వారి పాలిట శాపంగా మారి డెత్ వార్నింగ్ అవుతుందని,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.మితిమీరిన వేగంపై వాహనదారులకు అవగాహన సదస్సు మితిమీరిన వేగం ప్రాణాశంకటంగామారుతుందని మీరిన వేగం రోడ్డు నిబంధనపై అవగాహన సూచనలుచేస్తూ, ఎస్పి ఈ సందర్భంగా మాట్లాడుతూ, వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని,ఈ క్రమంలో రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారని అన్నారు.ఏ విష యంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయనిసూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిఏటా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారిలో హెల్మెట్ లేకుండా, సీట్ బెల్టు లేకుండా, పరిమితికి మించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారే అధికంగా ఉన్నారన్నారు.

**జాగ్రత్తలు పాటిస్తే.....**

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉండటంతో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. వాహనడ్రైవర్లు ఎక్కువ గంటలు వాహనాలను నడపడం వల్ల అలసిపోయి నిద్రలోకి జారుకొని అర్ధరాత్రి తెల్లవారుజాము వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. డ్రైవర్లు అలసిపోయే వరకు ఎక్కువ గంటలు వాహనాలను నడపకూడదు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకోకూడదు.



**వినూత్నంగా ప్రచారం..** జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలతో పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, ఆర్టీసి డ్రైవర్లతోపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించే వారికి జరిమానాల రూపంలో నగదు వసూలు చేసే అధికారులు ప్రస్తుతం ప్రజల్లో మార్పు రావడం కోసం వినూత్నంగా జరిమానాలకు బదులుగా హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు పూలు అందిస్తూ మార్పును కోరుకుంటున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు జరగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలి. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబ సభ్యులకు కలిగే ఆవేదనను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ హెచ్చరించారు .

## మీడియా మిత్రుల ఆధ్వర్యంలో ఇబ్రహీం భాయ్ జన్మదిన వేడుకలు

- **కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇబ్రహీంకు జన్మదిన శుభాకాంక్షలు**
- **పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు చెక్కల శ్రీశైలం, అప్సర్ బాయ్, బైరమోని మహేష్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి18:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం భాయ్ జన్మదిన వేడుకలు షాద్నగర్ పట్టణం



సీఎస్కే విల్లాస్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన జర్నలిస్టులు రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు, a6 టీవీ అధినేత అప్సర్ భాయ్, మరియు జ్యోతి రిపోర్టర్ బైరమోని మహేష్ లు పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్ ఖాన్, రఘునాయక్, అగనూరు బసవేశ్వర్, మరియు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న ఇబ్రహీం భాయ్ కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బొప్పాయి పంటను సందర్శించిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 18:** రైతు భరోసా సర్వేలో భాగంగా శనివారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల మరియు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మండలంలోని దాట్ల గ్రామంలో సర్వే ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగుకు పనికిరాని భూములను కచ్చితంగా లెక్కించి రైతు భరోసా నుండి వాటిని మినహాయించాలని సూచించడం జరిగింది. అనంతరం దాట్ల శివారులోని బొప్పాయి పంటను వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులు సందర్శించడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా దంతాలపల్లి మండల తహసీల్దార్ కాటం చంద్ర రాజేశ్వర్, మండల వ్యవసాయ అధికారి వాహిని,డిప్యూటి తహసిల్దార్ శ్రీలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష, దీక్షిత్,ఉదయ్ కిరణ్, దాట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై పరిశీలన

- మండల కేంద్రంలో తెల్ల రేషన్ కార్డుల వెరిఫికేషన్



**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో గౌరవ జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి, వరంగల్ జి,రామిరెడ్డి , మండలంలో రేషన్ కార్డుల వెరిఫికేషన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై సీతారాంపురం గ్రామంలో జరుగుచున్న సర్వేను పరిశీలించడం జరిగింది. వెరిఫికేషన్ తొందరగా కంప్లీట్ చేయాలని, వెరిఫికేషన్ లో ఎలాంటి పొరపాటు జరగకూడదుఅని తెలియజేస్తూ , జనవరి 20వ, తారీకు వరకు అన్ని గ్రామ పంచాయతీలలో సర్వే పూర్తి చేయాలని నెక్కొండ ఎం పీ డీ వో , వి, ప్రవీణ్ కుమార్ కి సూచించడం జరిగింది. నెక్కొండ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభల ద్వారా కొత్తగా చేర్చబడిన తెల్ల రేషన్ కార్డుల సభ్యుల వివరాలను సంపూర్ణంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాల్సిందిగా, అలా జరగకుండా గ్రామ సభల ద్వారా ప్రజల ముందే ఆయా మండల పరిధిలోని గ్రామంలో ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు సూచనలను అందించడం జరిగింది.

# బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


- బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుంది
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 18:** మరిపెడ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం 2025 క్యాలెండరు ఆవిష్కరణ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చి పార్టీ పదవుల్లో పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు ఆధ్వర్యంలో రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ..మాట్లాడుతూ బీసీ లు రాజకీయంగాఎదగాలని ఆకాంక్షించారు, కాంగ్రెస్ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు, పీసీసీ అధ్యక్షులుగా బీసీ కులానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ ను నియమించిన విషయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,డోర్నకల్ నియోజకవర్గం బీసి అధ్యక్షులు ముత్యం రాకేష్, మరిపెడ మండల బీసీ అధ్యక్షులు ఉప్పల రమేష్, కార్యదర్శి కొత్తకొండ భరత్, నరసింహులపేట మండలం బీసి అధ్యక్షులు పవన్ ..బిసి నాయకులు అర్జున్ ,సాయి ,ఉమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

- అందజేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్




**తొలి అక్షరం/మరిపెడ, జనవరి 18:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం నందు ఉన్నటువంటి స్పోర్ట్స్ ఆడిటోరియంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి అన్నారు ప్రజలకు త్వరలోనే రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇంకా చాలా సంక్షేమ పథకాలు తీసుకొస్తాం అన్నారు మాటలు చెప్పడం కాదు చేతల్లో చేసి చూపిస్తాం అన్నారు రానున్న రోజుల్లో మరిపెడ బంగ్లా కి ఒక సబ్ రిజిస్టర్ ఆఫీస్ తీసుకొస్తాం తీసుకొచ్చే విధంగా కార్యచరణను రూపొందించాం అన్నారు ఇందిరమ్మ ఇల్లులు కట్టుకునే ప్రతి ఒక్కరికి ఇసుక ఫ్రీగా ఇస్తాం అన్నారు ఎవరైనా ఇసుకను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులైనా సరే అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల. అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి మాజీ సర్పంచ్ రామ్ లాల్ షేక్ అప్జల్ గండి మల్లేశం నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మోకుదెబ్బ క్యాలెండరు ఆవిష్కరణ



**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి18:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోని నెక్కొండ మండల కేంద్రం లోని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంవత్సరం 2025-26 క్యాలెండరు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై క్యాలెండరు ఆవిష్కరణ చేసి ప్రసంగించడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ ముందుండి పని చేస్తుదన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు పోటీ చేయాలని, వారి గెలుపు కోసం ప్రతి గౌడ కులస్తులు కృషి చేయాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులుఅధిక స్థానాల్లో పోటీచేసి తమ సత్తా చాటాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు అంబాల రాంగోపాల్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కారింగుల సురేష్ గౌడ్, సొసైటీ అధ్యక్షులు కక్కేర్ల నాగయ్య గౌడ్, నెక్కొండ వైస్ ఎంపీపీ ధోనికెలా సారంగపాణి గౌడ్, జిల్లా నాయకులు కొండి రాము గౌడ్, చెన్న కేశవులు గౌడ్, గోపా నాయకులు జక్కుల మధు గౌడ్, మండల అధ్యక్షులు లింగాల వెంకట్ గౌడ్, కదురు సాంబయ్య గౌడ్, కొయ్యేడ శ్రీనివాస్ గౌడ్, జనగాం సాయన్న గౌడ్, మూసిన సారయ్య గౌడ్, దిశ శ్రీనివాస్ గౌడ్, గోల్కొండ వెంకట్ గౌడ్, పల్సం రాజేందర్ గౌడ్, కక్కేర్ల అనిల్ గౌడ్, చిన్నకొర్పోల్ కోయ్యడ,సుధాకర్ గౌడ్, గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ అనిల్ కుమార్ గౌడ్, కొయ్యడ ఐలయ్య గౌడ్, కొయ్యడ రాజు గౌడ్, గడ్డం సంతోష్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమావేశం విజయవంతం చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం,కోసం వాటి పరిష్కారం కోసం జనవరి 19వ, తేదీన మానుకోటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు . పోతు జ్యోతి రెడ్డి , విచ్చేయుచున్న సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి తెలంగాణ దినకారులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని, విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి. తెలియజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి. ఉద్యమకారుల పెన్షన్ మంజూరు చేయాలి. హెల్త్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. బస్సులలో మరియు రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి అని కోరడం జరిగింది. జిల్లా నాయకులు డాక్టర్ అన్ని యాదగిరి . ముడుసు కొమ్మలు . సదానందం. పరకాల బిక్షపతి. తదితరులు తెలంగాణ ఉద్యమకారులకు పత్రికా ముఖంగా విజ్ఞప్తిచేయడం జరిగింది.

# క్రీడల్లో ముదిరాజులు సంపూర్ణంగా రాణించాలి

- ముదిరాజులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి
- ముదిరాజులలో ఐకమత్యం పెరగాలి
- కొందుర్గు మండల కేంద్రంలో పండగల సాయన్న ముదిరాజ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా యువత అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ




**తొలి అక్షరం/కొందరు, జనవరి18:** ముదిరాజ్ కులస్తులలో ఐకమత్యం పెరగాలని, క్రీడల్లో సంపూర్ణంగా రాణించాలని, ముదిరాజులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తాలూకా యువత అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ అన్నారు. కొందరు మండల కేంద్రంలో పండుగల సాయన్న ముదిరాజ్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయనను నిర్వాహకులు సాధనంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ పరమా ముదిరాజ్ మాట్లాడుతూ క్రీడల్లో అన్ని గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం వలన వారి మధ్య పరిచయాలు పెరిగి ఐక్యత పెరుగుతుందని, తద్వారా సత్సంబంధాలు బలపడతాయని, క్రీడల వలన మానసిక ఉల్లాసం కలిగి శారీరకంగా దృఢంగా తయారయ్యి మానసిక ఒత్తిళ్ళను జయిస్తారని, సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటారని, సామాజిక బాధ్యతలు పెంపొందించుకుంటారన్నారు. ప్రస్తుతం యువత క్రీడల్లో చాలా బాగా పాల్గొంటున్నారని, ఇంకా క్రీడాకారులుగా చాలా ఎత్తుకు ఎదగాలని, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మానసికంగా బలంగా తయారయ్యి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని అటు కుటుంబానికి ఇటు గ్రామానికి పెద్ద పేర్లు తేవాలని తెలిపారు. క్రీడల భవిష్యత్తు అంతా యువత చేతిలోనే ఉందని యువత క్రీడల్లో ఎల్లప్పుడు పాల్గొంటూ రాష్ట్ర స్థాయికి అటు నుండి జాతీయస్థాయికి ఎదగాలని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు ప్రతి మండలంలో ఒక మండలం తర్వాత మరొక మండలంలో జరిపిస్తామన్నారు. ముదిరాజులందరూ క్రీడల్లో పాల్గొని తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొంటున్న పలు జట్ల క్రీడాకారులు, నిర్వాహకులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ యువ నాయకులు మొహమ్మద్ కబీర్ అహ్మద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ప్రజలు అభిమానులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి18:** మంచి మనసున్న మారాజు పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన మంచి వ్యక్తి షాద్ నగర్ పట్టణ క్రికెట్ యువకుల అభిమాని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న డైనమిక్ యువ నాయకుడు, పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న షాద్ నగర్ నియోజకవర్గనికి చెందిన షాద్ నగర్ క్రికెట్ క్లబ్ గౌరవ అధ్యక్షులు, రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొహమ్మద్ కబీర్ అహ్మద్ కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్య త్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ షాద్ నగర్ అభి మానులు, నియోజవర్గ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

# పెబ్బేర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం, పలు శంకుస్థాపనలు

- ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి
- డా.బి.ఆర్ అంబేద్కర్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి18:** వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరు పట్టణంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, సెంట్రల్ లైటింగ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కల్వర్టులు వంటి పలు పనులకి ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,పెబ్బర్ మున్సిపల్ చైర్మన్ ఏద్దుల కరుణ శ్రీ సాయినాథ్. తదనంతరం కొల్లాపూర్ చౌరస్తాలో డా.బి.ఆర్ అంబేద్కర్ పార్క్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో పెబ్బర్ మున్సిపల్ చైర్మన్ ఏద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్స్ పద్మా వెన్నయ్య, పార్వతీ మహేందర్ గౌడ్, గోపి బాబు, రామకృష్ణ, చిన్న ఎల్లారెడ్డి, మేకల సునీత ఎల్లయ్య, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్స్ ఫరీదా బేగం, బోయ శ్రీదేవి, బి పి ఐజాక్, మున్సిపల్ అధికారులు మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయుల అవగాహన సదస్సును జయప్రదం చేయండి: టిపిటిఎఫ్ పిలుపు..




**తొలి అక్షరం/నెల్లికుదురు, జనవరి 19:** నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు ను జయప్రదం చేయాలని టి పి టి ఎఫ్ మండలశాఖ పిలుపునిచ్చింది. ఆదివారం మండల కేంద్రము జరిగిన టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నూతన ఉపాధ్యాయుల అవగాహన సదస్సు ను నిర్వహించారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలోఈ నెల 19వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగే డీఎస్సీ- 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సుకు సంబంధించిన కర పత్రాన్ని టి పి టి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఆర్సీ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పైన అవగాహన కలిగి ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అందుకే ఈ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్వహిస్తోన్న ఈ సదస్సు లోఉపా ధ్యాయ" ఉద్యమచరిత్ర" సమకాలీన" కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి ఏ ప్రసంగించనున్నారని. తదుపరి వృత్తి నిబద్ధతుపాఠశాలలపరిరక్షణ అనే అంశంపై టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు ప్రసంగించనున్నారు. కావునఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి శ్రీరామ్ ప్రవీణ్ కుమార్, సంపత్ రెడ్డి, మధుసూదన్, కరుణాకర్,ప్రవీణ్,శ్రీనివాస్, ఉమా రాణి, ఉషా రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 178వ ఆరాధనోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జనవరి18:** త్యాగరాజ ఆరాధనోత్సవాలల్లో పాల్గొన్న అహుతులందరికి రుచికరమైన భోజనాన్ని నగర ప్రముఖవర్తక శ్రేష్ఠులు బజ్జూరి సువర్ణం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ముగింపు కార్యక్రామానికి పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝూ ముఖ్య అధితిగా విచ్చేసి వారి సందేశములో త్యాగరాజు గొప్పతనాన్ని ప్రశంసిస్తూ చేపట్టిన కార్యక్రమ ప్రముఖలను అభినందించారు.వారు ప్రముఖ త్యాగరాజ విద్వాన్సులు తిరుపతయ్య ని సన్మానించడం, కార్యక్రామానికి విశిష్ట అతిథిగా వచ్చిన మీరా సంగీత మండలి అధ్యక్షులు,జాతీయ గ్యాస్ డీలర్ల అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు తో పోలీస్ కమీషనర్ కి సన్మానం జరిగింది.

## అంబేద్కర్ చౌరస్తాలో తప్పిన పెను ప్రమాదం

**తొలి అక్షరం/మంథని:** మంథని పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎరువుల లోడుతో వచ్చిన లారీ ఆకస్మాత్తుగా లోడును అన్లోడ్ చేసే క్రమంలో ఒకేసారి అకస్మాత్తుగా రోడ్డు కృంగి లారీ దిగబడ్డ సంఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.అలాగే రోడ్డు మార్గాన వెళ్లే వాహన దారులు,రోడ్డు ప్రక్కన పండ్ల షాపు చిరు వ్యాపారులను అందరిని భయాందోళనకు గురి చేసింది. కాకపోతే ఏలాంటి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వ్యాపారాలు నిర్వహించే యజమానులు భారీ వాహనాలను పట్టణ లోపలికి అనుమతించకూడదని కనీస విచక్షణ లేకుండా పోయిందని పట్టణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు సామాగ్రి గోదాములను ఊరు బయట నిర్మించుకొని కార్యకలా పాలు నిర్వహించుకోవాల్సిందిగా పట్టణ ప్రజలు భావిస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు కూడా గోదాములను బయట ఏర్పాటు చేసుకునే చొరవ చూపి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాతక్షణ తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# పశువుల కాపరి నుండి ప్రపంచ సదస్సు వరకు...

# డాక్టర్ సామ రవీందర్ రెడ్డి గమనం

- అభినందించిన ప్రొఫెసర్ హర గోపాల్
- ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి
- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి18:** సింగపూర్ విశ్వవిద్యాలయం సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో సస్టైనబుల్ ఇండియా భాగస్వామ్యంతో ఫిబ్రవరి మొదటి వారంలో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్ లో తన పరిశోధనా పత్రాన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి సమర్పించబోతున్నారు. గ్రామీణ నేపథ్యం ఉన్న వారు అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడం అరదు అలాంటిది నా తర్వాత మా గ్రామం నుంచి నన్ను ఇన్స్పిరేషన్ గా తీసుకొని ప్రపంచ స్థాయి సెమినార్ కు వెళుతున్న అసిస్టంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి కి అభినందనలు. ప్రస్తుతం సామాజిక పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ప్రయత్నం చేయడం ప్రయోజనకరంగా ఉంటుందని ప్రొఫెసర్ హర గోపాల్ అన్నారు. ఇలాంటి అవకాశాలను వదులుకోవద్దని విద్య ఎప్పుడు మనిషిని వెనుకబడ నీయదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అభినందిస్తూ పర్యావరణ అంశమైన క్లైమేట్ మిటిగేషన్ పైన ఇంకా పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని ప్రపంచ ముఖ్య సమస్యలు పర్యావరణ సమస్య ఒకటి అని దానిపైనే పేపర్ రాసి ప్రజలు చేస్తున్నందుకు అభినందిస్తూ అధ్యాపకులు ఎప్పుడు విద్యార్థులు ఏమైనా విషయం మరావ కూడదు అని చెప్పారు. చదువునే నమ్ముకుని ఎంతో వృద్ధి లోకి వచ్చిన వ్యక్తులు చాలా మంది ఉంటారు, అందులో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి ఒకరు. షాద్నగర్ నియోజకవర్గం లో ని మొగిలిగిద్ద హమ్లెట్ విలేజ్ రంగదాములలో పేద కుటుంబంలో జన్మించిన సామ రవీందర్ రెడ్డి అక్షరాలను నమ్ముకుని అంతర్జాతీయ స్థాయి సెమినార్ల వరకు వెళ్తున్న నేపథ్యం డాక్టర్ సామ రవీందర్ రెడ్డి చిన్నప్పుడే తండ్రి చనిపోతే తల్లి కిష్టమ్మ కష్టపడి చదివించింది. ఈ నేపథ్యంలో కుటుంబం కోసం పశువులను కాస్తూ, వ్యవసాయం చేస్తూనే, అన్న రంగారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ విద్యాలయాల్లోనే ప్రాథమికవిద్య నుండి ఉన్నత విద్య వరకు పూర్తి చేశారు. ప్రాథమిక విద్యను మొగిలిగిద్ద పాఠశాలలో, ఇంటర్ షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అర్థశాస్త్రంలో పీజీ కాకతీయ విశ్వవిద్యాలయంలో , ఎంఈడి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, అర్థశాస్త్రంలో పీహెచ్ డీ ని కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. డిగ్రీ తర్వాత ఆర్థిక సమస్యలు భారంతో పాండ్స్ పౌడర్ కంపెనీలో లేబర్ కూడా పనిచేశాడు. ఈ నేపథ్యంలోని స్కూల్ అసిస్టెంట్ గా, ఎస్ఇఆర్టీ లో పాఠ్యపుస్తకాల రచయితగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గా, పనిచేసి ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ గా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ గా జాతీయస్థాయిలో క్యాంపుల్లో విద్యార్థులను పాల్గొనే విధంగా ప్రోత్సహించారు. అదే విధంగా షాద్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వసతులకు దాతలు సాయంతో అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేశారు. ఉద్యోగం చేస్తున్న క్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వారి తో పాటు, వరంగల్ లో నన్నయ్య వారసులచే కాకతీయ వైభవ పురస్కారం, వివేకానంద లెజెండరీ అవార్డు, ఢిల్లీ లో సంఘమిత్ర జాతీయ పురస్కారం, పాన్ ఇండియన్ నేషనల్ అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఇంతవరకు మూడు జాతీయస్థాయి జర్నల్స్ లో నాలుగు అంతర్జాతీయ స్థాయి జర్నల్స్ లో వివిధ అంశాలలో ఇతని పరిశోధనా పత్రాలు ప్రచురించబడ్డాయి.ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో వాతావరణంలో మార్పుల అంశము ఒకటి ఈ సందర్భంగా అర్బన్ డిజైన్ స్ట్రాటజీ ఫర్ క్లైమేట్ మెడిటేషన్ అనే అంశం మీద సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో సస్టైనబుల్ ఇండియా వారి భాగస్వామ్యంతో ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు ఆహ్వానం అందుకొన్నాడు. ఆ ప్రపంచ స్థాయి సెమినార్ లో పర్యావరణం పైన తన పరిశోదనా పత్రం సమర్పించబోతున్నాడు. దేశంలోని మెట్రోపాలిటన్ నగరాల్లో వాతావరణం సమతుల్యానికి నిర్మాణాలు ఏ విధంగా ఉండాలో సూచించే విధంగా పరిశోధన పత్రం సమర్పిస్తున్నాడు. డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో జరిగే అంతర్జాతీయ సెమినార్ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సమస్యలపై పరిశోధనా పత్రాలు సమర్పించే ప్రయత్నం చేస్తానని చెప్పాడు. మొగలిగిద్ద , రంగధాముల గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలి..

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్
- మున్సిపల్ కమిషనర్ ఎన్ రవీందర్‌కి వినతి పత్రం..

**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 18:** ప్రజా పాలనలో రేషన్ కార్డులకు ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకున్న అర్హుల అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య మాట్లాడుతూ, గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇచ్చే దానిలో నిర్లక్ష్యం చేసిందని. కాబట్టే గద్దె దింపారని అన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజాపాలనను పటిష్టాత్మకంగా తీసుకొని అందులో దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, ఆ దరఖాస్తులో ఆప్షన్ లేకున్నా ఒక తెల్ల పేపరు మీద రాసుకుని దరఖాస్తు పెట్టుకున్న రేషన్ కార్డులు ఇస్తామని అధికారులు ప్రభుత్వం చెప్పడం ఎంత వరకు సమంజసం మాన్నారు. ఒక్కొక్క కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు పెళ్లిళ్లు చేసుకుని వేరే కాపురము పెట్టుకొని జీవిస్తున్నారని. వీరికి రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. మహబూబాబాద్ పట్టణంలో ప్రతి వార్డులో 200 వరకు దరఖాస్తులుచేసుకోవడం జరిగిందని. కానీ ప్రతి వార్డుకు20 నుండి 30 వరకు ఎంపిక చేసినట్లు చెప్పడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రేషన్ కార్డు కీలకం కాబట్టి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్డులు అర్హులైన అందరికీ అందాలంటే దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. లేనియేడల పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్. వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న. నక్క సైదులు. బానోతు వెంకన్న. తోట శ్రీనివాస్ .ఎర్ర శ్రీనివాస్. మందుల మహేందర్. బానోత్ ప్రకాష్. తోట యాకయ్య, బానోత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.







## అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

- వీర్లపల్లి సర్వేలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే

**తొలి అక్షరం/నందిగామ , జనవరి18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డ్,) లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలలో అర్హులను గుర్తించి పారదర్శకంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ అధికారులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ ,వీర్లపల్లి, మామిడిపల్లి గ్రామాలలో సర్వేలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఎండిఓ సుమతి, ఎంపీఓ తేజసింగ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,జిల్లెల్ల రామ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమారగౌడ్, ఆగీర్ రవికుమార్, పసుల బుచ్చయ్య, జాలగూడెం రాజు,సి నర్సింలు,నవీన్ కుమార్ గౌడ్ ,సీతారాం, మంకాల శ్రీశైలం, గడ్డం జంగయ్య, ప్రభు, ఎం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



## మజీద్ మామిడిపల్లిలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/నందిగామ, జనవరి18:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండలం మజీద్ మామిడిపల్లిలో చేకూర్తి సుదర్శన్ మరియు వాలీబాల్ అసోసియేషన్ మజీద్ మామిడిపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో 5 వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ క్రీడలను, విద్యను నిర్వీర్యం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్లో క్రీడలకు, విద్యకు పెద్దపీట వేసిందన్నారు. యువతపైనే దేశ భవితవ్యం ఆధారపడి ఉందని అందరూ ఏకతాటిపై ఉంటే విజయాలు మీ సొంతమవుతాయని ధైర్యం చెప్పారు. ఏ సమస్య వచ్చిన మీ ఎమ్మెల్య శంకర్ మీ వెంటే ఉంటాడని భరోసా ఇచ్చారు.





# క్షమించండి సార్..

**● సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకొచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

# సైఫ్ దాడి నిందితుడికి మాఫియాకు సంబంధం లేదు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన దుండగుడు ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం ముంబై పోలీసు శాఖకు చెందిన 30 బృందాలు ఇంకా గాలిస్తున్నాయి. సైఫ్‌పై దాడితో అండర్‌వరల్డ్‌కు లింకు లేదని ఆ రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. అటాకర్ ఎటువంటి క్రిమినల్ గ్యాంగ్‌కు పనిచేయడం లేదన్నారు. అసలు ఎవరి ఇంట్లోకి ఎంటర్ అయ్యాడన్న విషయంలో కూడా ఆ వ్యక్తికి క్లారిటీ ఉండకపోవచ్చు అని పోలీసులు తెలిపారు. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తరహాలో ఉన్న ఓ కార్పెంటర్‌ను అదుపులో తీసుకున్నారు పోలీసులు. బాంద్రా పోలీసు స్టేషన్లో అతన్ని విచారించిన తర్వాత రిలీజ్ చేశారు. ఖాన్‌పై జరిగిన అటాక్‌తో అతనికి సంబంధం లేదన్నాడు. ఈ కేసులో ఇప్పటి వరకు ఎవర్నీ అరెస్టు చేయలేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి ఫోటో సీసీటీవీ ఫుటేజ్‌కు చిక్కింది. సైఫ్ అలీఖాన్ ఉండే సద్గురు శరన్ అపార్ట్‌మెంట్‌లోకి ఆ రోజు తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఓ వ్యక్తి ముఖానికి ఎరుపు రంగు స్కార్ఫ్ పెట్టుకుని మెట్ల మార్గంలో బిల్డింగ్ ఎక్కినట్లు పోలీసులు చెప్పారు. దొంగతనం చేయాలన్న ఉద్దేశంతోనే ఆ వ్యక్తి సైఫ్ ఇంట్లోకి ప్రవేశించినట్లు మహారాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ తెలిపారు. కత్తి దాడితో అండర్‌వరల్డ్ లింక్ లేదన్నాడు. ప్రస్తుతం సైఫ్ లీలావతి ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు. మరో రెండుమూడు రోజుల్లో అతన్ని డిశ్చార్జ్ చేయనున్నారు.



# థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి



బాలకృష్ణ డాకు మహరాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పుబుద్ధి కావడం లేదు. అలా చెబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.



# ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

# సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.



# నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మానసీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డిపై మాధవి లత ఫిర్యాదు



సినిమా రంగంలో ఉన్న మహిళలపై అనుచితంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సినీ నటి మాధవి లత కోరారు. ఈ మేరకు శనివారం 'మా' అసోసియేషన్ ట్రెజరర్ శివ బాలాజీకి ఫిర్యాదును అందజేశారు. సినీరంగంలోని మహిళలపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం చేస్తూ సినిమా వారిపై ఆరోపణలు చేయడం కరెక్టు కాదంటూ పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు మానవహక్కుల సంఘానికి, పోలీసులకు, ఫిల్మ్ ఇండస్ట్రీకి ఫిర్యాదు చేశాను. ఎవరూ స్పందించలేదు. అందుకే 'మా' కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతానంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.